సాక్షి ప్రకాశం

ఆదివారం । 8 । జనవరి । 2023



గంజాయి స్మగ్లర్లకు చెక్

గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్న ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 66 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

- IIలో..



కూలీల బతుకులు అతలాకుతలం

జిల్లాలో శనివారం రెండుచోట్ల జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందగా, 30 మందికిపైగా కూలీలు గాయపడ్డారు.

- IIలో..

గరిష్టం/కనిష్టం
28 /21

వాతావరణం

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వాతావరణంలో తేమ శాతం అధికం.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

ప్రకాశం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9440796202 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
యర్రగొండపాలెం	రూ.1,460/-	కొండేపి	రూ. 940/-
గిద్దలూరు	రూ.1,215/-	దర్శి	రూ.1,020/-
సంతనూతలపాడు	రూ.1,160/-	కనిగిరి	రూ.1,155/-
ఒంగోలు	రూ.1,135/-	మార్కాపురం	రూ.1,290/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

న్యూస్‌రీల్

నేడు, రేపు రెండు రాష్ట్రాల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ

మార్కాపురం: స్థానిక డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రంలో ఈనెల 8, 9 తేదీల్లో మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో షటిల్, బ్యాడ్మింటన్ (డబుల్స్) నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరెడ్డి, షేక్ అమీర్‌బాషా తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతిగా రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.25 వేలను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, పిన్నిక నాగేశ్వరరావు, వక్కలగడ్డ మల్లికార్జున్, నాల్గవ బహుమతి రూ.20 వేలను న్యాయవాది భూపని కాశయ్య అందిస్తారన్నారు. బెస్ట్ ప్లేయర్ అవార్డుగా రూ.10 వేలు ఇస్తారని చెప్పారు. ఈ పోటీలను 8వ తేదీ ఉదయం 10 గంటలకు మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు, సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డీఎస్పీ డాక్టర్ ఎం.కిషోర్‌కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు 7022838353, 9703244003 నంబర్‌లను సంప్రదించాలని కోరారు.

14 నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

కొనకనమిట్ల: సంక్రాంతి పండగ సందర్భంగా గొట్లగట్టు గ్రామంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8096476870, 9912312365 నంబర్లను సంప్రదించాలన్నారు.

విద్యపై కేంద్రం వివక్ష

మార్కాపురం టౌన్: విద్యపై కేంద్రం వివక్ష చూపుతోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలు శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. అధ్యక్షవర్గంగా విజయ్, బ్రహ్మాచారి, దేవరాజు, జీవన్ వ్యవహరించారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని కాషాయికరణ, ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. జిల్లా యూనివర్శిటీకి నిధులు కేటాయించాలని, మార్కాపురంలో పీజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వినోద్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిచ్చయ్య, బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు కంకణాల ఆంజనేయులు, సోమయ్య తదితరులు మాట్లాడారు.


అణగారిన వర్గాలకు న్యాయ సేవలందించాలి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎ.భారతి

ఒంగోలు: అణగారిన వర్గాలకు, న్యాయ సేవలకు అనుసంధానకర్తలుగా న్యాయసేవ సహాయకులు పనిచేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి పేర్కొన్నారు. స్థానిక కోర్టు భవనాల సముదాయంలోని తన చాంబరులో న్యాయ సేవా సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబుతో కలిసి శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూ అనంతరం దరఖాస్తుదారులకు న్యాయ సేవా సహాయకుల ముఖ్య భూమిక ఏమిటనే దానిపై అవగాహన కల్పించారు. సమాజంలో చాలామందికి చట్టంపై అవగాహన లేక సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో తెలియక ఇబ్బందులు పడే వారికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎలా న్యాయం అందిస్తుందనేది వివరించి వారికి పరిష్కార మార్గం చూపించేందుకు చొరవ చూపాలన్నారు. ఉచితంగా న్యాయవాదిని నియమించే ఏర్పాటు, ఉచిత న్యాయ సహాయం, ప్రీలిటిగేషన్ స్థాయిలో సమస్యల పరిష్కారం గురించి బాధిత వర్గాలకు తెలియజేయడం న్యాయసేవా సహాయకులు ప్రథమ కర్తవ్యం అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు పాల్గొన్నారు.

పచ్చ బ్యాచ్.. పరువుపాయే..!



అది సినిమా ఫంక్షన్ అని మరిచారు.. ఎప్పటిలాగే పచ్చ బ్యాచ్ చీప్ ట్రిక్స్‌కు తెరతీసింది. వేదిక పేరుతో టీడీపీ రచ్చ.. రచ్చ చేసింది. ఇక ఎల్లో మీడియా అసత్య కథనాలను వండి వార్చేసింది. ప్రభుత్వం కుట్ర చేస్తోందంటూ ఊదరగొట్టింది. వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ ఫంక్షన్ వేదికగా జరిగిన ఈ హైడ్రామాను రక్తి కట్టించబోయిన ఈ బ్యాచ్ బోర్లాపడింది. హీరో, చంద్రబాబు వియ్యంకుడు బాలకృష్ణ, దర్శకుడు మలినేని గోపీచంద్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

- వేడుక సాక్షిగా ఎల్లో గ్యాంగ్ దిగజారుడు రాజకీయాలు బట్టబయలు
- వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు అనుమతులు రద్దు చేశారంటూ నానాయాగీ
- అనుమతులు ఇవ్వలేదంటూ ప్రభుత్వం, పోలీసులపై ఆరోపణలు
- 800 మందికి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్పీ మలికాగర్గ్
- బాలినేని వాసన్న వల్ల ఈవెంట్ ప్రశాంతమన్న డైరెక్టర్ గోపీచంద్
- పోలీసులు సైతం బాగా సహకరించారని వ్యాఖ్యానించిన బాలకృష్ణ, డైరెక్టర్
- ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో వేదికపై కనీసం దామచర్ల పేరు కూడా ప్రస్తావించని వైనం
- దామచర్ల నీచ రాజకీయాలను ఛీత్కరించుకుంటున్న ప్రజలు

సాక్షిప్రతినిధి, ఒంగోలు:

మలినేని గోపీచంద్ దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ ఫంక్షన్‌ను సినిమా బృందం ఒంగోలు నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది. తొలుత వేదికను రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఏబీఎం గ్రౌండ్‌లో జరుపుకోవాలని నిర్వాహకులు తలంచారు. అందుకోసం ఏర్పాట్లు చేసుకునే ప్రయత్నంలో బందోబస్తు, సభ అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ఎంత మంది అభిమానులు, ప్రజలు వస్తారని పోలీసులు నిర్వాహకులను అడిగారు. 35 వేల మందికి పైగా పాసులు ఇవ్వాలని భావిస్తున్నామని చెప్పారు. దీంతో పోలీస్ అధికారులు ఈ గ్రౌండ్ కేవలం 15 వేల మందికి మాత్రమే సరిపోతుందని, ఇంకెక్కడైనా విశాలమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని సూచించారు. దీంతో వారు ఉత్తర బైపాస్‌లోని ఒక విశాలమైన ప్రాంతాన్ని ఎంచుకొని అనుమతుల కోసం పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇది ఒకపక్క జరుగుతుంటే మరో పక్క ఎల్లో గ్యాంగ్ అసత్య ప్రచారానికి పూనుకుంది. ఏబీఎం గ్రౌండ్‌లో నిర్వహించుకునేందుకు ఇచ్చిన అనుమతులను పోలీసులు రద్దు చేశారంటూ నానా రభస చేసింది. మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఒక అడుగు ముందుకేసి దీన్ని రాజకీయంగా వాడుకోవటానికి, తనకు అనుకూలంగా మలుచుకోవటానికి సిద్ధమైపోయారు. వెంటనే విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి తమ హీరో సినిమా ఫంక్షన్‌కు అన్యాయం జరిగిపోతోందంటూ తనదైన శైలిలో నానా యాగీ చేశాడు. ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు వచ్చే జనాలకు ఏబీఎం గ్రౌండ్ సరిపోదని నిర్వాహకులకు పోలీస్ అధికారులు సూచించారే తప్ప వ్యతిరేకించలేదన్న సంగతి కూడా పూర్తిగా వినకుండానే రాజకీయ కోణాన్ని ఆవిష్కరించారు. దీనిని ఆసరాగా తీసుకుని ఎల్లో మీడియా రెచ్చిపోయింది. కావాలనే ప్రీ రిలీజ్ ఫంక్షన్‌ను అటు పోలీసులు, ఇటు వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అడ్డుకుంటున్నాడని జోరుగా ప్రచారం కూడా చేసింది. ఎలాగైనా రాజకీయంగా వాడుకోవాలని చూసిన దామచర్ల చివరకు విఫలమయ్యాడు. దీంతో జనాల్లో కొద్దో గొప్పో ఉన్న పరువును కూడా పోగొట్టుకున్నాడు. ఇదిలా ఉంటే శుక్రవారం రాత్రి ఒంగోలు నగరంలో వీరసింహారెడ్డి ప్రీ రిలీజ్ ఫంక్షన్ ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమం విజయవంతంగా సాగిందని ఫంక్షన్ వేదికగా సినిమా డైరెక్టర్ మలినేని గోపీచంద్ ప్రకటించారు. నా కల సాకారం కావడానికి, ప్రీ రిలీజ్ ఫంక్షన్ విజయవంతానికి మా బాలినేని వాసన్నే కారణమని స్వయంగా వేదిక సాక్షిగా ప్రశంసించారు. దీంతో అసలు వాస్తవం ఏమిటో ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది. హీరో బాలకృష్ణ కూడా పోలీసులు బాగా సహకరించారని స్వయంగా ప్రశంసించారు. అయితే ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో అటు బాలకృష్ణ కానీ, ఇటు సినిమా డైరెక్టర్ గోపీచంద్ కానీ మాజీ ఎమ్మెల్యే దామచర్ల పేరును కూడా ప్రస్తావించలేదు. దీంతో ప్రతిదాన్నీ రాజకీయం చేయాలనుకునే దామచర్ల పరువు నిలువునా పోయినట్లయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దామచర్లను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అయ్యాయి.



వేదికపై బాలినేని శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్న డైరెక్టర్ మలినేని గోపీచంద్

ఏపీపీఎస్‌సీ పరీక్షలు పక్కాగా నిర్వహించాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఒంగోలు అర్బన్: ఏపీపీఎస్‌సీ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ఈ నెల 8వ తేదీ గ్రూప్–1 సర్వీసులకు స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఒంగోలులోని పరీక్ష కేంద్రం ఏకేవీకే కాలేజీలో నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఏపీపీఎస్సీ జారీ చేసిన మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని, పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలన్నారు. స్మార్ట్ వాచ్‌లు, సెల్‌ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించకుండా అభ్యర్థులను పకడ్బందీగా తనిఖీలు చేయాలన్నారు. పక్కా తనిఖీల తర్వాతే కేంద్రాల్లోకి అనుమతించాలని ఆదేశించారు. సీట్ల కేటాయింపు, పరీక్ష పత్రాల పంపిణీ, పరీక్ష పూర్తయ్యాక బండ్లింగ్, సీలు తదితర అంశాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షలు రాసే దివ్యాంగులకు అవసరమైన అన్నీ సదుపాయాలు పరీక్ష కేంద్రంలో సిద్ధం చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ పక్కాగా అమలు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఆర్వో ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ నరసింహం, ఓఎంసీ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.


ప్రజల బలికే బాబు మీటింగులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జూపూడి

- జగన్ పాలన సంక్షేమానికి నిదర్శనం
- వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్

సింగరాయకొండ: చంద్రబాబు సభలు ప్రజల బలిని కోరుకుంటే.. జగన్ పాలన సంక్షేమాన్ని కోరుకుంటుందని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ అన్నారు. సింగరాయకొండలోని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి నివాసం వద్ద శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూపూడి మాట్లాడారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చంద్రబాబు గగ్గోలు పెడుతున్నారని తన పాలనలో ఆయన అప్పు చేయలేదా అని జూపూడి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంతరాలు లేని సమాజాన్ని సృష్టించడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబు తాను సీఎంగా దిగిపోయేటప్పుడు 2019 వ సంవత్సరంలో మూడు లక్షల కోట్ల రూపాయల అప్పు తెచ్చారని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో బాబు మీటింగులు పెడితే జనం పిట్టల్లా రాలుతున్నారని ఎద్దేవా చేశారు. దీంతో రోడ్లపై సభలు నిషేధిస్తే దానికి బాబు రాద్ధాంతం చేస్తున్నాడని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలోనే కార్పొరేషన్ల రుణాలు అధికంగా వచ్చాయని జూపూడి లెక్కలతో సహా వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా టీడీపీ ఐదేళ్ల పాలనలో 2019 వ సంవత్సరం వరకు 2,58,580 మందికి రూ.3,834 కోట్లు తిరిగి చెల్లించేలా రుణాలు ఇస్తే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తన మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక కోటి 35 లక్షల 63 వేల 409 మందికి ఆరు రెట్లు అదనంగా రూ.18,215 కోట్ల రుణాలను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా అవినీతి రహితంగా బటన్ నొక్కడం ద్వారా అందించారని గుర్తు చేశారు.





పట్టుబడిన గంజాయితో ఎస్పీ మలికా గర్గ్, ఏఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ నాగరాజు



పొదిలి: అరెస్ట్ చేసిన నిందితులతో సీఐ, ఎస్సైలు

- ఆకస్మిక తనిఖీల్లో ఆరుగురు అరెస్టు
- 66 కేజీల గంజాయి స్వాధీనం
- విశాఖ ఏజెన్సీ నుంచి చిత్తూరు, కడప జిల్లాలకు తరలింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ మలికా గర్గ్, జిల్లాలో పలు చోట్ల కూడా..

గంజాయి స్మగ్లర్లకు చెక్



రూరల్ సీఐ రాంబాబుకు ప్రశంస పత్రం అందజేస్తున్న ఎస్పీ మలికా గర్గ్ తదితరులు

ఒంగోలు:

గంజాయి స్మగ్లర్లను కట్టడి చేస్తామని ఎస్పీ మలికాగర్గ్ స్పష్టం చేశారు. మద్దిపాడు మండలం రాచవారిపాలెం వద్ద గురువారం అరెస్టు చేసిన ఆరుగురు నిందితుల వివరాలను శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం లో వెల్లడించారు. వారివద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 66 కేజీల గంజాయిని మీడియా ముందు హాజరు పరిచారు. ఆమె మాట్లాడుతూ విశ్వసనీయంగా అందిన సమాచారం తో అదనపు ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ నాగరాజు, రూరల్ సీఐ రాంబాబు, వారి పరిధిలోని ఎస్సైలు, మద్దిపాడు డిప్యూటీ తహసీల్దారు, వీఆర్వోల సమక్షంలో ఆకస్మిక వాహన తనిఖీలు జరిగాయన్నారు. ఈ క్రమంలో ఒక కారులో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడున్నారని, ఆ కారులో 34 కేజీల గంజాయి పట్టుబడిందని చెప్పారు. వారిచ్చిన సమాచారం మేరకు బైకుపై వెళుతున్న ఇద్దరు వ్యక్తుల వద్ద మరో 16 కేజీల గంజాయి లభ్యమైందన్నారు. మరో వ్యక్తి వాహన తనిఖీలు జరుగుతున్నాయని తెలుసుకుని నడుచుకుంటూ వెళుతుండగా అతనివద్ద నుంచి 16 కేజీలను సీజ్ చేసినట్లు చెప్పారు. కారు, బైకుతో పాటు 66 కేజీల గంజాయిని సీజ్‌చేసి ఆరుగురిని అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. గంజాయిని విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతమైన చింతపల్లి వద్ద కొనుగోలు చేసి చిత్తూరు, కడప జిల్లాలకు తరలిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో కడప జిల్లా సీకే దిన్నె మండలం ఎంఎంఎస్ బిడికి గ్రామానికి చెందిన ఆవుల రాము (ప్రస్తుతం సత్యసాయి జిల్లా కుంట గ్రామంలో నివాసం), కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ జిల్లా గుట్టపల్లి మండలానికి చెందిన మోటుపలకల కోనపరెడ్డి, కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరానికి చెందిన పడిగ రేవతి, మేకల అలివేలు, పాటూరు నరసింహులు, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం గొర్రెల దుర్రి గ్రామానికి చెందిన కొర్ర సంజీవరావు ఉన్నారు. కేసు పురోగతికి కృషి చేసిన పోలీసు అధికారులను అభినందించి నగదు రివార్డులు అందించారు.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

పొదిలి: గంజాయి అమ్మకాలు సాగించే నలుగురిని అరెస్ట్ చేయటంతో పాటు వారి వద్ద నుంచి 1100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ ఖాజామొహిద్దీన్ తెలిపారు. స్థానిక సెబ్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పొదిలి ప్రకాశ్‌నగర్‌కు చెందిన ఇట్ల తిరుపతయ్య, అతని భార్య లలితను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 700 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పిచ్చిరెడ్డితోటలో నివాసం ఉంటున్న పాలకీర్తి నాంచార య్య వద్ద 200 గ్రాములు, దర్శి ముస్లీం బజారులో నివాసం ఉంటున్న షేక్.మస్తాన్‌వలి వద్ద 200 గ్రాములు స్వాధీనం చేసుకుని ఆ నలుగురిని అరెస్టు చేశారు. వీరందరికీ కందుకూరుకు చెందిన గురునాథం సిద్దయ్య అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తుంటాడని, అతనిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. దాడుల్లో సెబ్ ఎస్సై రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మలాపురం పరిసరాల్లో గంజాయి స్వాధీనం


పెద్దదోర్నాల: మండల పరిధి పెద్దబొమ్మలాపురం గ్రామ పరిసరాల్లోని వాగు పోరంబోకు భూమిలో సాగు చేస్తున్న గంజాయి మొక్కలను సెబ్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్సుమెంట్ సీఐ రాగమయి ఆధ్వర్యంలో ఎస్సై పద్మజ, సిబ్బంది దాడులు నిర్వహించి వాగు పోరంబోకులో సాగు చేస్తున్న 45 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మొక్కలు ఎవరు సాగు చేస్తున్నారన్న వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని సీఐ.రాగమయి తెలిపారు.

గుడ్ ట్రయల్ మానిటరింగ్‌తో సత్ఫలితాలు

- బాధితురాలైన దివ్యాంగురాలికి న్యాయం

ఒంగోలు: ఎస్పీ మలికాగర్గ్ ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ సత్ఫలితాన్నిస్తోంది. దివ్యాంగురాలిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధించడం ఇందులో భాగమని పోలీసు వర్గాలు వెల్లడించాయి. సింగరాయకొండ మండలం ఊళ్లపాలేనికి చెందిన ఏ.పవన్‌కుమార్ దివ్యాంగురాలైన యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగిక దాడి చేసిన ఘటనపై అప్పటి సింగరాయకొండ సీఐ యం.మురళీకృష్ణ దర్యాప్తు నిర్వహించి నిందితుడ్ని రిమాండ్‌కు పంపించి, చార్జిషీటు దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.కొండారెడ్డి సాక్ష్యాధారాలతో నిందితుడిపై నేరం నిరూపించారు. దీంతో రెండో అదనపు జిలా కోర్టు జడ్జి యం.ఏ.సోమశేఖర్ నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ. 2వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అప్పటి సింగరాయకొండ సీఐ మురళీకృష్ణ, ఎస్సై రమణయ్య, కోర్టు లైజన్ ఏఎస్సై లక్ష్మీనారాయణ, సింగరాయకొండ కోర్టు హెడ్ కానిస్టేబుల వి.బాలమురళిని ఎస్పీ మలికాగర్గ్ శనివారం అభినందించారు.

నేడు రామయోగి తాత ఆరాధన



గుత్తికొండ రామయోగి తాత చిత్రపటం



రామయోగితాత సమాధి అయిన శాసనం

కురిచేడు: మండలంలోని పొట్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గుత్తికొండ రామయోగితాత ఆరాధనా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు సోమవారం ప్రారంభమై బుధవారంతో ముగుస్తాయి. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు చేశారు. ఈ ఉత్సవాలకు ఆంధ్ర, తెలంగాణతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, అన్నదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దాతలు కూడా అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. స్వామివారు పొట్లపాడులో 1833లో జీవసమాధి అయినట్లుగా శాసనాలు తెలుపుతున్నాయి. ఉత్సవాల్లో తొలిరోజు దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటారు. సంతానం కలుగుతుందని, గాలి, దయ్యం లాంటివి వెళ్లిపోతాయని భక్తుల నమ్మకం. సంతానం లేని వారికి స్వామివారి వద్దకు వచ్చి వరపడిన తరువాత సంతానం కలిగితే స్వామివారి పేరును తమ బిడ్డలకు పెట్టుకోవటం ఇక్కడ కు వచ్చే భక్తులకు ఆనవాయితీ. తొలిరోజు రాత్రికి జాగరణ చేస్తారు. భక్తుల సౌకర్యార్థం విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వామివారి ఉత్సవమూర్తిని రథంలో ఉంచి గ్రామోత్సవం నిర్వహిస్తారు. రెండో రోజు బాలా త్రిపురసుందరీ దేవికి మొక్కులు తీర్చుతారు. మూడో రోజు గ్రామస్తులు గురుపూజ కార్యక్రమం నిర్వహిస్తారు. ఆలయానికి వచ్చే భక్తులు రోడ్డు మార్గాన అయితే కురిచేడు నుంచి ఐదు కిలోమీటర్లు ఆటోల ద్వారా వెళ్లాల్సి ఉంది. దొనకొండ నుంచి 10 కిలోమీటర్లు ఆటోల ద్వారా వెళ్లాలి. రైలు మార్గాన వచ్చే వారు ఎక్స్‌ప్రెస్ రైలుకు కురిచేడు, దొనకొండ స్టేషన్లలో దిగి రోడ్డు మార్గాన రావాలి. ఆర్డినరీ రైలులో వచ్చే వారు పొట్లపాడు రైల్వే స్టేషనులో దిగితే రెండు కిలోమీటర్లు నడక మార్గం ఉంటుంది.



రామయోగి తాత జీవసమాధి

ముగిసిన పాలిటెక్నిక్ జిల్లా స్థాయి ఆటల పోటీలు



స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఓవరాల్ చాంపియన్‌షిప్ అందుకుంటున్న ఒంగోలు పేస్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు

ఒంగోలు: జిల్లా స్థాయి పాలిటెక్నిక్ పురుషుల ఆటల పోటీలు శనివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిశ్రమల అధికారి మధుసూదనరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు శారీరక ఉత్సాహాన్ని, సామర్థ్యాన్ని పెంచేందుకు తోడ్పడతాయని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శారీరక ఎదుగుదలతోపాటు మానసిక ఎదుగుదలకు కూడా ఉపకరిస్తాయన్నారు. సాంకేతిక విద్య ఆర్‌జేడీ నిర్మల్‌కుమార్ ప్రియ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తారన్నారు. పోటీల్లో ప్రతి కాలేజీ నుంచి ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు ఉండాలని సూచిస్తూ విజేతలకు బహుమతులు అందించారు. ఇటీవల విజయవాడలో ఏపీ స్టేట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ టెక్నికల్ ఫెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్న రైజ్ కాలేజీ విద్యార్థులకు రూ.50 వేల నగదు బహుమతిని ఆర్‌జేడీ అందించారు. కార్యక్రమాన్ని ఒంగోలు డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ సీవీఎల్ఎన్ శివప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు. ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్ షిప్ ఇండివిడ్యువల్స్‌ను యూవీ అవినాష్ (కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ), టీమ్ చాంపియన్‌షిప్ - పేస్ పాలిటెక్నిక్ కాలేజీ (ఒంగోలు), గేమ్స్ ఓవరాల్ చాంపియన్‌షిప్–పేస్ పాలిటెక్నిక్ కాలేజీ (ఒంగోలు), గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ చాంపియన్‌షిప్–పేస్ పాలిటెక్నిక్ కాలేజీ (ఒంగోలు), కబాడీ విజేతగా చీరాల సెయింట్ ఆన్స్, రన్నర్స్‌గా పేస్ పాలిటెక్నిక్ కాలేజీ, వాలీబాల్ విన్నర్స్‌గా పేస్ పాలిటెక్నిక్ కాలేజీ, రన్నర్స్‌గా డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు కైవసం చేసుకున్నాయి. బాల్ బ్యాడ్మింటన్‌లో విజేతగా పేస్, ద్వితీయ విజేతగా రైజ్ పాలిటెక్నిక్ కాలేజీలు నిలిచాయి.

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION – APMSIDC DIVISION ONGOLE

SHORT TENDER NOTICE

No.3/EE/APMSIDC/OGL/2022-23/ Dt.07-01-2023

Tenders are invited for three works for Civil repairs for Standardization of Labour Rooms in CHCs at Cumbum, Martur & Addanki in Prakasam District" (Rs.11.50, Rs.24.00 & Rs.13.00 Lakhs). Last date for receipt of tender Dt.25.1.2023, 3.00PM details can be had at website www.apeprocurement.gov.in

Sd/- Executive Engineer, APMSIDC Division, Ongole.

e-ప్రొక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండర్ నోటీసు

కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. ఒంగోలు వారి కార్యాలయపు e-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు నిట్ నెం.06/2022-23 తేది: 06.01.2023 ద్వారా పుల్లలచెరువు గ్రామములో గల బ్రాంచ్ లైబ్రరీ భవన నిర్మాణపు పనికి అర్హత గల కాంట్రాక్టర్ల నుండి e-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ళను తేది: 09.01.2023 ఉ.గం.11.30 నుండి తేది: 18.01.2023 మ. గం.02.30 వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 18.01.2023 సా. గం.04.00 వరకు మరియు బిడ్లు తేది: 18.01.2023 సా. గం.04.30 నుండి తెరవబడును. ఇతర వివరముల కొరకు సెల్: 9908661999 కు ఫోను చేసి తెలుసుకొనవచ్చును.

సం/- పి.భాస్కరబాబు, కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. ఒంగోలు

ప్రముఖ ఎండోవాస్కులర్ సర్జన్ వైద్యసేవలు మన ఉపాస్ హాస్పిటల్ నందు

డా॥ సురేష్ రెడ్డి తుపాకుల గారు

DNB General Surgery, Dr.NB., Vascular and Endovascular Surgery (Army Hospital RR Delhi)

మా హాస్పిటల్ నందు 08-01-2023, ఆదివారం

కన్సల్టేషన్ కొరకు అందుబాటులో ఉంటారు. సమయం: ఉ॥ 9 నుండి మ॥ 1 గం॥ వరకు

ప్రత్యేక సేవలు:
- వేరికోస్ వేయిన్స్
- డయాబెటిక్ ఫుట్
- లింఫోడిమా
- దీర్ఘకాలిక పాదాల పుండ్లు
- ఆర్టీరియో వెనస్ ఫిస్టులా
- ఉదర మరియు థొరాసిస్ బృహద్ధమని అనూరిజమ్స్
- మెసెంటెరిక్ ధమని మరియు సిరల వ్యాధులు
- పోర్టల్ సిర థ్రాంబోసిస్
- కరోటిడ్ ధమనుల వ్యాధులు
- ధమని & సిరల వ్యాధులు
- పరిధీయ ధమనుల వ్యాధి లోతైన సిరల థ్రాంబోసిస్

ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, రైల్వే స్టేషన్ రోడ్, ఒంగోలు

అపాయింట్‌మెంట్ కొరకు: Ph : 08592-225500, Cell : 72079 50541

కూలీల బతుకులు అతలాకుతలం

- వేర్వేరు ప్రమాదాల్లో ఒకరి మృతి, మరొకరికి బ్రెయిన్ డెడ్
- ముప్పై మందికి పైగా గాయాలు

కడుపు నింపుకోవడం కోసం పనులకు బయలుదేరిన పేదల కుటుంబాల్లో పెను విషాదం అలముకుంది. జిల్లాలో శనివారం రెండు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ఒకరు మృతి, మరొకరి బ్రెయిన్ డెడ్ కాగా.. ముప్పై మందికి పైగా కూలీలు గాయపడ్డారు.



సంఘటనా స్థలంలో క్షతగాత్రులు



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన ఆటో

- కంభం మండలంలో ఒకరు మృతి, నలుగురికి తీవ్ర, ఆరుగుకి స్వల్ప గాయాలు

కంభం: కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడటంతో ఒకరు మృతి చెందగా పది మందికి పైగా కూలీలు గాయపడ్డ సంఘటన శని ఉదయం మండలంలోని సూరేపల్లి సమీపంలో జరిగింది. కంభం నుంచి రెండు ఆటోల్లో 30 మందికిపైగా కూలీలు మిర్చి కోతలకు తర్లుపాడు మండలానికి బయలుదారారు. సూరేపల్లి సమీపంలో ఒక ఆటో బోల్తా పడటంతో వారంతా ఆటో కిందపడిపోయారు. 108 వాహనంలో కొంత మందిని తరలించగా, మిగిలిన క్షతగాత్రులను జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ తన కారులో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తీవ్రగాయాలపాలైన కంభం పార్కు వీధికి చెందిన అనంతలక్ష్మి (46) ని మెరుగైన చికిత్స కోసం ఒంగోలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. ఆటోలో ఉన్న మౌలాబి, జీనత్, భాగ్యలక్ష్మి తలకు, కాళ్ళకు తీవ్రగాయాలయ్యాయి. వీరికి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. బషీర, లక్ష్మమ్మ, ఖాసింబి, మహబూబ్‌బీ, గౌసియా, ఇతర కొంతమంది కూలీలకు వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులంతా పట్టణంలోని పార్కువీధి, లాడ్‌ఖాన్‌వీధి, కోనేటి వీధికి చెందినవారు. సంఘటనా స్థలాన్ని సీఐ రమేష్, ఎస్సై నాగమల్లేశ్వరరావు పరిశీలించారు. వైద్యశాలలో క్షతగాత్రుల నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



ఒంగోలు వైద్యశాలలో చికిత్సపొందుతున్న ఈసా రమేష్

ట్రాలీ ఆటో బోల్తా పడి..

నర్సరాజుపాలెం (మర్రిపూడి): ట్రాలీ ఆటో బోల్తాకొట్టి ఒకరు తీవ్రంగా గాయపడగా మరో 20 మంది పచ్చాకు కూలీలకు స్వల్ప గాయాలైన సంఘటన మండలంలోని నర్సరాజుపాలెం గ్రామంలో శనివారం జరిగింది. కందుకూరు మండలం పరిధిలోని ఇక్కిరాలపేట గ్రామానికి చెందిన 21 మంది పచ్చాకు కూలీలు ట్రాలీఆటోలో మర్రిపూడి మండలంలోని నర్సరాజుపాలెం గ్రామానికి వచ్చారు. రైతులు యాళ్ల వెంకట్రావు, మహీంద్రకు చెందిన పొగ చేలో పచ్చాకు రెలిపి బ్యారన్‌లో పెట్టేందుకు ఆదే ఆటోలో నర్సరాజుపాలెం పొగచేలో నుంచి ఊర్లోకి బయలు దేరారు. ఈ క్రమంలో నర్సరాజుపాలెం బీసీ కాలనీకి సమీపంలోని పిల్ల వాగు చప్టా వద్ద పై నుంచి దిగబోయిన ట్రాలీ ఆటో ఆదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో 20 మంది పచ్చాకు కూలీలకు స్వల్పగాయాలు కాగా, ఇక్కిరాలపేట గ్రామానికి చెందిన పచ్చాకు కూలీ ఈసా రమేష్ (50)కు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో ఒంగోలు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా బ్రెయిన్ డెడ్ అయినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం పి.గుడిపాడు గ్రామ పరిధిలోని అనూష మినరల్స్ గ్రానైట్ ఫ్యాక్టరీలో 28 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శనివారం మధ్యాహ్నం స్థానికులు గుర్తించి సంతనూతలపాడు పోలీసులకు సమాచారం అందించారు. గ్రానైట్ ఫ్యాక్టరీలో నుంచి వచ్చే వేస్ట్ వాటర్ తొట్టిలో పడి మృతి చెందినట్లుగా పోలీసులు గుర్తించారు. మృతి చెందిన వ్యక్తి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై బి.శ్రీకాంత్ తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్‌మార్టంకు పంపించినట్లు తెలిపారు. మద్యం మత్తులో వేస్ట్ వాటర్ తొట్టిలో పడి మృతి చెందాడా..? లేక ఇతర కారణాలేమై ఉంటాయోనని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దొంగ నోట్ల కేసులో ఐదుగురు అరెస్టు

యర్రగొండపాలెం: దొంగ నోట్ల కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై జి.కోటయ్య శనివారం తెలిపారు. మండలంలోని నరసాయపాలెంలో ఈ నెల 1వ తేదీ పింఛన్ లబ్దిదారులకు రూ.500 దొంగనోట్లు 39 పంపిణీ చేసిన విషయం విదితమే. ఈ కేసులో ముగ్గురు నరసాయపాలెం, ఇద్దరు పల్నాడు జిల్లా గురజాలకు చెందిన నిందితులను అరెస్టు చేసి మార్కాపురం కోర్టులో హాజరు పరచినట్లు చెప్పారు.

ఉభయ రాష్ట్రాల కవితల పోటీల్లో విద్యార్థినికి బహుమతి



సాయి కీర్తన

మార్కాపురం టౌన్: ఏపీ, తెలంగాణ రాష్ట్ర స్థాయి కవితల పోటీల్లో మార్కాపురం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని సాయికీర్తన 6వ స్థానం సాధించిందని హెచ్ఎం శ్రీదేవి శనివారం తెలిపారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి హైదరాబాదు వారు, అక్షరమే ఊపిరి అనే అంశంపై నిర్వహించిన పోటీలో పాల్గొందన్నారు. ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు సాంబశివరావును అభినందించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

ఉచిత కంప్యూటర్ శిక్షణ

■ నిరుద్యోగులు M/Fకు ఫ్రీగా M.S.ఆఫీస్, Tally, స్పోకెన్ ఇంగ్లీష్ (BTC), సాఫ్ట్‌స్కిల్స్ కోర్సులు నేర్పించి జాబ్ కల్పించబడును. ఫ్రీమీల్స్+ఫ్రీహాస్టల్. సం॥K.K.కంప్యూటర్స్,ఒంగోలు. ✆9441903162 [O-786183]

నవోదయ / సైనిక్ కోచింగ్

■ సాయి విజ్ఞాన్ నవోదయ & సైనిక్ అకాడమి దర్శి & దొనకొండ, ఏప్రిల్ 29వ తేదిన జరిగే నవోదయ ప్రవేశ పరీక్షకు ఉత్తమ శిక్షణ. 33సం॥లు అనుభవంగల ఫ్యాకల్టీచే నడుపబడుచున్న సంస్థ. అడ్మిషన్స్ జరుగుచున్నవి. హాస్టల్ వసతి కలదు ✆ 70931 31321, 99987 17311 [O-786185]

Real Estate

■ స్త్రీ శక్తి HSJS రిజిస్టర్ సంస్థ ద్వారా దొనకొండ రైల్వే స్టేషన్ 3km ఇళ్ళు 1/4 కి.మీ దూరంలో మహిళల అభివృద్ధికై 72 గజాలు 44వేలు, చ॥గ॥లు 25వేలు. 8367061657, 9052631509 [G-776123]

■ గుంటూరు చుట్టుప్రక్కల గోరంట్ల, లాం, అంజలి, జనచైతన్య, కల్పతరు, మధురానగర్, చలపతి, GPR, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, వైష్ణవి అన్ని ప్రైవేటు వెంచర్స్‌లో ప్లాట్స్ అమ్మ/కొన. 9985537575 [G-779819]

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6045]

■ నెల్లూరు టౌన్ మరియు పరిసర ప్రాంతాలలో ప్లాట్లు, ఇళ్ళు, అపార్టుమెంట్స్ అమ్మదలచిన వారు సంప్రదించండి. సెల్ : 94946 47066. [NA-21519]

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ 9492770739 [G-874]

PLOTS / FLAT FOR SALE

■ ఒంగోలు, కర్నూల్‌రోడ్, నవభారత్ బిల్డింగ్ పడమర వైపు 16 అడుగుల రోడ్ నందు 20.8 అ॥ఫేస్‌తో 74 అ॥లలోతుగల ఇండ్ల మధ్య గల షుమారు 21 గదుల ఇంటి స్థలం అమ్మబడును. ✆ 90305 50039 [OA-678]

■ ఒంగోలు రాజీవ్‌నగర్ DBKR అపార్ట్‌మెంట్ లో 1370 Sqft. 2 బెడ్ రూం ఫ్లాట్ ప్లింట్ + కామన్ ఏరియా + కార్ పార్కింగ్ గలది అమ్మబడును. సంప్ర॥ ✆ 94401 83078 [O-771745]

■ Rs. 4375/- D.T.C.P. వెంచర్, గ్రౌండ్ వాటర్, హైవే, రైల్వే స్టేషన్ కు దగ్గరగా. ఫోన్ : 7788998459 [HA-7822]

■ Mungamur Donka Kalavagattu Bank Colony, Plot Sale 69/29 WF (38) Sy. 3/1A, Behind (Ghandi) Saraswat Jr. College (V), RTC Colony. Ph: 9502724444, [H-748348]

BUILDING FOR SALE

■ ఒంగోలు టౌన్, ఏనుగుచెట్టు దగ్గర, కృష్ణుడి బొమ్మ వెనుక గల 3 గదుల బిల్డింగ్ (డూప్లెక్స్ బిల్డింగ్) అన్ని వసతులతో గలది - అమ్మబడును. సంప్ర॥ ✆ 93903 38908 [O-786180]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■ దర్శి పట్టణంలో తూర్పు ఫేసింగ్‌తో గల 2 అంతస్తుల భవనం అమ్మకమునకు కలదు. ఈ బిల్డింగ్‌కు ప్రతినెల Rs.16000/- అద్దెవచ్చుచున్నది. పూర్తి వివరాలకు సంప్రదించగలరు. సుబ్బారెడ్డి ✆ 73969 99512, 77996 60063 [O-786187]

PLOT WANTED

■ ఒంగోలు నెల్లూరు బస్టాండ్ నుండి రాజధాని సెంటర్ మెయిన్ రోడ్‌కి దగ్గరగా 10 అ॥ ఫేసింగ్‌తో 9 గదుల సెమీ కమర్షియల్ స్థలం కొనబడును. నో బ్రోకర్స్. jainelectricals@gmail.com [B-1201759]

AGRI LANDS FOR SALE

■ బాపట్లజిల్లా,కొరిశపాడు(మం), దైవాలరావూరు గ్రామంలోని ఎ1-67సెంట్లు (సుమారు) వ్యవసాయ భూమి అమ్మబడును. వివరములకు సంప్ర॥✆ 97047 96098, 99088 62323. [O-786161]

LAND FOR SALE

■ రేణంగివరం జాగర్లమూడివారిపాలెం గ్రామాల మధ్యలో నేషనల్ హైవే ప్రక్కన 1/2 లేదా 1 ఎకరా స్థలం (కమర్షియల్ ల్యాండ్) అమ్మబడును ఆసక్తికలవారు కాంటాక్ట్ పాత పొగాకు కంపెనీ శ్రీరామ్ వే బ్రిడ్జి ఎదురు, రేణంగివరం ✆ 77021 38324, 96188 99078 [O-771581]

RENT / LEASE

■ ఒంగోలు పదవ తరగతి వరకు ప్రభుత్వ గుర్తింపు పొంది అన్ని వసతులు కలిగిన హైస్కూల్ అద్దెకు ఇవ్వబడును. వెంటనే సంప్ర॥ ✆ 77807 79680, 91770 14253 [O-786190]

Services

మెగా హోమ్ లోన్/మార్టగేజ్ లోన్స్ మేళా! లోన్స్ ఇవ్వబడును ... పూర్తిగా ఫ్రీ గా పొందండి 93473 54314, 63023 38256 BHARAT BANK

BUSINESS OFFER

■ మా "Sofit Tissue Papers" సేల్స్ కొరకు ఏరియాల వారిగా డీలర్‌షిప్ & మార్కెటింగ్ టీం సంప్ర: 7997998865, 8106865812 [H-786808]

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనపురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకా రం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 88024 89999 [B-6044]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786657]

TOURS & TRAVELS

■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357 [HA-89353]

Wanted

■ APSRTC ఒంగోలు కార్గోకౌంటర్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ M/F వెంటనే కావలెను. మంచిజీతం కలదు. సం॥ ✆ 8309573468, 80081 22450 [O-786189]

■ ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీకి ఒంగోలు, మార్కాపురం, చీరాల, నాయుడుపేట, గూడూరులకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తిగల వారు సం॥ ✆ 77991 11188 [O-786186]

■ ఆలూరి నర్సింగ్‌కాలేజీ నందు క్రింద స్టాఫ్ కావలెను. ట్యూటర్స్ Q: M.Sc / B.Sc నర్సింగ్ వార్డెన్స్, Q: ఇంటర్ కావలెను. ఉచిత నివాస వసతి కలదు. నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. అడ్రస్ : రామనగర్ 8వ లైను, ఒంగోలు. సెల్ : ✆ 92464 64452, 78933 96425 [OA-697]

■ సువర్ణ కుటీర్ డెవలపర్స్ ప్రై॥లి॥ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ&పురుషులు కావలెను. Q:10th-డిగ్రీ, A:18 to 30 సం॥లు జీ॥ 20,000 to 40వేలు సం॥ ✆ 90149 27701. [O-786184]

■ LK చిట్స్ & LK టీ & కాఫీ జంక్షన్, గుప్తాస్ మిడ్‌టౌన్, ఒంగోలు నందు పనిచేయుటకు జిల్లా అంతటా సేల్స్ & మార్కెటింగ్ పర్సన్స్, కలెక్షన్ బాయ్స్ & డ్రైవర్లు కావలెను. ✆ 73309 35589. [O-771742]

■ YUVARAJ ఎంటర్ ప్రైజెస్ వారి నందన్ E.V-2 వీలర్స్ కొరకు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, జిల్లాలో అన్నిప్రాంతాల నుండి మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Q:10th/ఆపైన. జీ॥10-25వేలు ✆ 89856 04348 [O-786188]

■ VF Foot Wear ఒంగోలు నందు పనిచేయుటకు M/F సేల్స్ వర్కర్లు-4 గురు మరియు కంప్యూటర్ తెలిసిన ఆపరేటర్-1 కావలెను. సంప్ర॥ ✆ 93921 87777 [O-771744]

■ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో ఒంగోలు, అద్దంకి, చీరాల, దర్శి, గిద్దలూరు, మార్కాపురంలలో పనిచేయుటకు రికవరీ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. వ-29 సం॥ లోపు అ: ఇంటర్ / డిగ్రీ. టూవీలర్ తప్పనిసరి. సం॥ ✆ 98856 29535, 98865 09584 [OA-145]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఇన్సెంటివ్స్ కలవు. Freshers can also apply ✆ 9618888036, 9966384666 [G-5879]

■ నరసరావుపేటలోని Raymond Shop నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ మరియు టైలర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్: 93939 31193 [G-790894]

■ డాక్టర్స్ ఫార్మశి మెడికల్ స్టోర్ నందు C.S పురం, దర్శి, పొదిలి నందు పనిచేయుటకు అనుభవం గల వ్యక్తులు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్ర॥ 9494797187, 8688772277. [NA-5225]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899 [B-768]

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:6301728311 [G-776005]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776007]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■ తేజ మీడియా నందు పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మండలాల వారిగా విలేకర్లు (రిపోర్టర్స్) కావలెను. 7382472349 email: tejamedia.hr@gmail.com [G-776112]

■ మాడ్యులర్ కిచెన్, ఎలివేషన్ గ్లాస్ & ACP వర్క్స్ కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం అవసరం లేదు. సంప్ర: ✆ 9985153208, 96663 13007 [B-1197723]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792805]

■ CMS Infosystems Ltd # Vacancy # Ongole # Cash Officer Salary 12000/- + Allowance. (4to8K) + Medical Insurence. Q: SSC/ Inter above. ✆ 90000 51455, 93970 93765 [O-771743]

వివరాలకు సంప్రదించండి : క్లాసిఫైడ్స్ : ఒంగోలు 90102 02856 90102 02762

క్లుప్తంగా

వైఎస్సార్ బీమా నగదు పంపిణీ



వైఎస్సార్ బీమా నగదు అందిస్తున్న సర్పంచ్ నాగమణి

చీమకుర్తి: సంతనూతలపాడు అంబేడ్కర్‌నగర్‌కు చెందిన బల్లికురవ భూలక్ష్మికి వైఎస్సార్ బీమా కింద రూ.10 వేల నగదును స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ చేతుల మీదుగా శనివారం అందించారు. భూలక్ష్మి భర్త శ్రీనివాసరావు (34) గుండెపోటుతో మరణించడంతో మట్టి ఖర్చులకు ఆ మొత్తాన్ని అందించారు. మిగిలిన రూ.90 వేలను త్వరలో అందిస్తామని తెలిపారు. భూలక్ష్మి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని సర్పంచ్, వైస్ ఎంపీపీ భరోసా ఇచ్చారు.

జీవో నంబర్ వన్‌ను ఉపసంహరించుకోవాలి



నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న వామపక్షాలు

ఒంగోలు: జీవో నంబర్ వన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీల నాయకులు కోరారు. ఆ మేరకు శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జీవో ఎంఎస్ నంబర్ వన్ ప్రతులను దహనం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి హనీఫ్, సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డీవీఎన్ స్వామి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

47 మంది మందుబాబులకు జైలు శిక్ష

ఒంగోలు: మద్యం మత్తులో వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన 47 మందికి రెండు రోజుల జైలు శిక్ష, మరొకరికి రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. మొత్తం 48 మందిని ఒంగోలు న్యాయస్థానంలో పోలీసులు హాజరుపరచగా, వారిలో 47 మందికి జైలు శిక్ష విధించడం చర్చనీయాంశమైంది.

ఉన్నత స్థానాలకు ఎదగాలి

- కెరీర్ గైడెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- విద్యార్థులతో కలెక్టర్ దినేష్ కుమార్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు అర్బన్: చిన్నతనంలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థులతో శనివారం కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించి ముచ్చటించారు. విద్యార్థుల కుటుంబ నేపథ్యంతో పాటు అభిరుచులు తెలుసుకున్నారు. విద్యార్థి దశ నుంచి సమాజంపై అవగాహన పెంచుకోవాలన్నారు. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ సాధిస్తే భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందన్నారు. లక్ష్యం సాధించేందుకు పేదరికం అడ్డుగా భావించకూడదని, ఎందరో పేదరికంలో జన్మించి ప్రపంచంలో ఉన్నత స్థానాలకు ఎదిగారని, అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేరేలా అవసరమైన కెరీర్ గైడెన్స్ క్లాసులను అందుబాటులోకి తీసుకొచ్చామని, సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి నింపే పుస్తకాలను సంతకం చేసి కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐఓ సైమన్ విక్టర్, ప్రిన్సిపాల్ వెంకటరావు, ఇంగ్లిష్ లెక్చరర్, కెరీర్ గైడెన్స్ కో ఆర్డినేటర్ సురేష్, సివిక్స్ లెక్చరర్ మాధవరావు, ఫిజిక్స్ లెక్చరర్ మాధవీలక్ష్మి, పీడీ డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల అపూర్వ కలయిక



సమావేశమైన న్యాయవాదులు

- 40 ఏళ్ల తర్వాత కలుసుకున్న లా కాలేజీ పూర్వ విద్యార్థులు

కొత్తపట్నం: నలభై ఏళ్ల క్రితం లా చదివిన వారంతా శనివారం కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్‌లో కలుసుకుని ఆనందంగా గడిపారు. ప్రస్తుతం సీనియర్ న్యాయవాదులుగా కొనసాగుతున్న వారంతా తమ కళాశాల రోజులను గుర్తుచేసుకున్నారు. వీఆర్ లా కళాశాలలో 1982–85లో లా కోర్సు పూర్తి చేసిన వీరంతా సుదీర్ఘకాలం తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆనాటి కాలేజీ సంఘటనలు గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. ప్రస్తుతం ఎవరెవరు ఏం చేస్తున్నారు, ఏ స్థాయిలో ఉన్నారు, వైవాహిక జీవితం, ఆరోగ్యం, పిల్లలు తదితర విషయాలన్నింటినీ పరస్పరం పంచుకున్నారు. ఒక్కొక్కరిగా వారి పిల్లలు, స్థితిగతులు, భవిష్యత్ ఆలోచనలను పంచుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో న్యాయవాదులుగా కొనసాగుతున్నారు. నెల్లూరు, ప్రకాశం, కడప, గుంటూరు జిల్లాల నుంచి న్యాయవాదులు హాజరయ్యారు. వీరి బ్యాచ్‌లో మొత్తం మూడు సెక్షన్లలో 180 మందికిగాను 52 మంది హాజరయ్యారు. 11 మంది చనిపోగా, వారికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అందరూ కలిసి విందు భోజనం చేశారు.

ఫిష్ ఆంధ్ర పథకాన్ని విజయవంతం చేయాలి

- నాణ్యమైన చేపలు, రొయ్యలు, పీతలను ప్రజలకు చేరువ చేయాలి
- చేపల విక్రయదారులు, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలతో కమిషనర్ వెంకటేశ్వరరావు



సమావేశంలో పాల్గొన్న కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ జేడీ చంద్రశేఖరరెడ్డి

ఒంగోలు సబర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫిష్ ఆంధ్ర పథకాన్ని విజయవంతం చేయాలని ఒంగోలు నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో చేపల విక్రయదారులు, వార్డు వెల్ఫేర్ సెక్రటరీలతో శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లా మత్స్యశాఖ జేడీ ఆవుల చంద్రశేఖరరెడ్డితో కలిసి నిర్వహించిన ఈ సమావేశంలో ఫిష్ ఆంధ్ర కార్యక్రమం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఒంగోలు నగర ప్రజలకు నాణ్యమైన చేపలు, రొయ్యలు, పీతలు వంటి మత్స్య ఉత్పత్తులను చేరువ చేయాలన్నారు. ఒంగోలు నగరంలో సుమారు 50 చేపల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దాదాపు రూ.కోటితో ఆక్వా హబ్ కూడా ఏర్పాటు చేస్తామని కమిషనర్ వెల్లడించారు. ఆక్వా హబ్ నిర్మాణానికి విక్రయదారులు ఆసక్తి కనబరచాలని కోరారు. మత్స్య విక్రయ కేంద్రాల ఏర్పాటుకు సుమారు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు అవసరమవుతాయని వివరించారు. ఫిష్ ఆంధ్ర పథకాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో ఫ్యామిలీ డాక్టర్

ఒంగోలు రూరల్: వలేటివారిపాలెం సచివాలయంలో 104 వాహనం ద్వారా శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. కరవది పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ వాణి, 104 వైద్యులు, సిబ్బంది, స్టాఫ్ నర్సులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ జ్యోతి, ఏఎన్ఎంలు భారతి, కృష్ణవేణి, స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. 104 వాహనం గ్రామానికి చేరుకోగానే 160 మంది వచ్చి చికిత్స చేయించుకుని మందులు తీసుకున్నారు. కొందరిని దీర్ఘకాలిక చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు సిఫార్సు చేశారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వాణి సూచించారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
TATA LPT 3118 BS III
2016 MODEL AP27TY8797
Cell : 80746 65071
37-1-4(1), 2nd Floor, Vara Prasad Complex, Trunk Road, ONGOLE.

బిల్డింగ్ అమ్మబడును
మైనంపాడు, రామాంజి కిరాణాషాపు సెంటర్‌లో 24 గదుల స్థలంలో తూర్పు దక్షిణం ఫేసింగ్‌తో నిర్మించబడిన 3 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును.
సెల్:
9989831068
9949870272

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

చీమకుర్తి: స్థానిక ప్రభుత్వ హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను రోటరీ క్లబ్ అధ్యక్షుడు గొల్లపూడి కోటేశ్వరరావు ఆర్థిక సహకారంతో అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో రోటరీ క్లబ్ సహకారంతో అందించిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శులు పరాంకుశం శ్రీనివాసమూర్తి, ఏ వీరారెడ్డి, ముప్పూరి చలమయ్య, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు ఒంగోలు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సోమవారం ఒంగోలు రానున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.15 గంటలకు స్థానిక పీవీఆర్ బాలికోన్నత పాఠశాల వద్ద ఉన్న శ్రీఅనంత కోదండరామస్వామి దేవస్థానంలో బ్రాహ్మణ సేవా సమితి నిర్వహించే పూజా కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. 9.45 గంటలకు గాంధీరోడ్డులోని గీతా మందిరంలో ఆనందమయి ఆధ్యాత్మిక పీఠం వారు నిర్వహించే తిరుప్పావై ప్రవచన కార్యక్రమానికి హాజరవుతారని, 11.30 గంటలకు స్థానిక నగర పాలక సంస్థ కౌన్సిల్ హాలులో నిర్వహించే అత్యవసర కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటారని వివరించారు. మిగిలిన సమయంలో స్థానిక రాంనగర్ 2వ లైన్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఒకరోజు ఆలస్యంగా మంచినీటి సరఫరా


ఒంగోలు సబర్బన్: నగరపాలక సంస్థ పరిధిలోని భాగ్యనగర్, హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో ఒక రోజు ఆలస్యంగా మంచినీటి సరఫరా చేయనున్నట్లు కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. మంచినీటి పైపులైన్‌కు మరమ్మతుల కారణంగా ఈ నెల 9వ తేదీ ఇవ్వాల్సిన ప్రాంతాల్లో 10వ తేదీ మంచినీరు సరఫరా చేస్తామన్నారు. అదేవిధంగా 10వ తేదీ ఇవ్వాల్సిన ప్రాంతాల్లో 11వ తేదీ, 11వ తేదీ ఇవ్వాల్సిన ప్రాంతాల్లో 12వ తేదీ మంచినీరు సరఫరా చేస్తామని చెప్పారు.



కళాకారుల సమాఖ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం



ప్రమాణ స్వీకారోత్సవంలో చింతామణి నాటకం సన్నివేశాలను ప్రదర్శిస్తున్న కళాకారులు

ఒంగోలు: ఏపీ రాష్ట్ర పౌరాణిక రంగస్థల కళాకారుల సమాఖ్య నూతన కమిటీ శనివారం ప్రమాణ స్వీకారం చేసింది. గౌరవ సలహాదారులుగా లంకపోతు అంజిరెడ్డి, వై.గోపాలరావు, ఏ.వెంకటేశ్వరరావు, అధ్యక్షునిగా డి.సుబ్బారావు (జూనియర్ డి.వి), ప్రధాన కార్యదర్శిగా ఎం.శాంతారావు (అల్లూరు ఎంపీటీసీ), ఉపాధ్యక్షులుగా అద్దంకి శ్రీనివాసరావు, మినగుళ్ల సుధాకర్ రత్నశ్రీ, కడప అక్కెల నాయకుడు, కడవా సుబ్బారావు, ట్రెజరర్‌గా మాకా ఆంజనేయులు, పలువురు కార్యవర్గసభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పేద కళాకారులకు అండగా నిలుస్తూ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందేలా ఐకమత్యంతో కృషి చేస్తామంటూ ప్రమాణ స్వీకారం అనంతరం ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం చింతామణి వంటి పలు పౌరాణిక నాటకాలలోని సన్నివేశాలను కళాకారులు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్న డీఈవో బి.విజయ భాస్కర్

ఒంగోలు: పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులు వేగవంతం చేయాలని డీఈవో బి.విజయ భాస్కర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక సమగ్రశిక్ష కార్యాలయంలో శనివారం నాబార్డు పథకం కింద 32 పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో నాడు-నేడులో జరుగుతున్న పనులకు సంబంధించి పాఠశాలల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా పనుల వారీ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పనులు ముమ్మరం చేయాలని ఆదేశించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఒంగోలు డివిజన్
9010224456 90103 57744
90102 02762 90102 02856
Office mail : sakshiongads@gmail.com

పేస్‌లో ముగిసిన గెస్ట్ లెక్చర్ సదస్సు

ఒంగోలు: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టర్ డి.సురేష్ ఆధ్వర్యంలో శనివారం గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహించారు. కంప్యూటర్ ఇంటర్ ఫేస్ యూజింగ్ అండ్ మెషీన్ లెర్నింగ్ అనే అంశంపై గోవా కంప్యూటర్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఈ.దామోదరరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక శాస్త్రంపై అవగాహన పెరుగుతుందన్నారు. కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ గెస్ట్ లెక్చర్, వర్క్‌షాప్ వంటి కార్యక్రమాలతో అధ్యాపకులు నూతన విద్యావిధానం, నూతన సాంకేతికతను తీసుకురావడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, హెచ్‌వోడీలు పాల్గొని పలు సలహాలు, సూచనలు చేశారు.

పత్రాల్లో పొరపాట్లు సరిచేయాలి

ఒంగోలు సబర్బన్: జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలలో నమోదు చేసిన వివరాలలో దొర్లిన తప్పులను సరిచేయాలని జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరు రంగారావు కోరారు. స్థానిక ప్రకాశం భవన్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్న భూ హక్కు పత్రాలను ఎడిట్ ఆప్షన్ బయట పెట్టకుండా అధికారులు తయారు చేస్తున్నారని ధ్వజమెత్తారు. భూ హక్కు పత్రాల ద్వారా భూముల కొనుగోలు, అమ్మకాలు అసాధ్యంగా మారే ప్రమాదం పొంచి ఉందన్నారు. మద్దిపాడు, టంగుటూరు మండలాల్లో ఇచ్చిన జగనన్న భూహక్కు పత్రాల్లో తప్పులు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. దొర్లిన తప్పులను సరిచేయడానికి ఇప్పటి వరకు ఎడిట్ ఆప్షన్ లేకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన వాటిలో 40 నుంచి 70 శాతం వరకు తప్పులు ఉన్నాయన్నారు. అధికారులు సరిచేసి ఇవ్వాలని కోరారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఫోన్ : 0866-2571633, 2571634, E-Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన/ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా/భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: దేవరపల్లి వెంకట రామిరెడ్డి మరియు దేవరపల్లి కృష్ణారెడ్డి, (A/C No. 102000NC00051509 & 102000NC00051253)
నివాసం : డి.నెం.4-149, ఇనమనమెళ్ళూరు గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా, బ్రాంచ్ ఆఫీస్ : ఒంగోలు (102000), డిమాండ్ నోటీసు తేది: 12-05-2022 ప్రకారం తేది.26-11-2021 నాటికి బకాయి రూ. రూ.12,19,916.20/- + తేది.27-11-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది: 19-09-2022.
బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 13-02-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 14-02-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ దేవరపల్లి వెంకట రామిరెడ్డి గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.2238/1994 తేది: 28-11-1994 ప్రకారం: ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, ఇనమనమెళ్ళూరు గ్రామం, ఎస్.నెం.117/1, పట్టా నెం.1లోని ఎ.1.23 సెంట్లు విస్తీర్ణంలో గల నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: దేవరపల్లి వెంకట రామిరెడ్డి గారి భూమి, దక్షిణం: ఋణగ్రహీత యొక్క మిగిలిన స్థలం, ఉత్తరం : ప్రభుత్వ డొంక (ఆర్ & బి రోడ్డు), పడమర : వాగు.	రూ. 20.00 లక్షలు	రూ. 2.00 లక్షలు

2) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ సోమినేని శ్రీహరి బాబు, తండ్రి : శ్రీ మాలకొండయ్య, (A/C No. 281700NC00005646 & 281700990000088)
నివాసం : పలుకూరు గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, బ్రాంచ్ ఆఫీస్ : పలుకూరు (281700), డిమాండ్ నోటీసు తేది: 21-01-2016 ప్రకారం తేది.30-09-2015 నాటికి బకాయి రూ. రూ.13,01,446/- + తేది.01-10-2015 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది: 11-05-2016.
బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 13-02-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 14-02-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ సోమినేని శ్రీహరిబాబు గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.10320/11 తేది: 24-10-2011 ప్రకారం: ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, పలుకూరు గ్రామం, వార్డు నెం.2 పద్ద ఆర్.ఎస్.నెం.622/2లో 166. 2/9 చ॥గజాల విస్తీర్ణంలో నిర్మించిన క్రింది & మొదటి అంతస్తుతో గల ఆర్‌సిసి భవనం మరియు భూమి యావత్తు ఆస్తి. ఐటమ్ నెం.1:- విస్తీర్ణం 250 చ॥అడుగులు లేదా 27.7/9 చ॥గజాలు లేదా 23.333 చ॥మీ., హద్దులు: తూర్పు: ప్రవేశం మరియు ప్రవేశం కొరకు ఉన్న 12 అ॥ 3 అంగుళాల వెడల్పు గల ఉమ్మడి బజారు. ఈ వైపు కొలత 14 అ॥ 6 అంగుళాలు. దక్షిణం: సోమినేని మాలకొండయ్య గారి ప్రహరీ గోడ. ఈ వైపు కొలత 17 అ॥ 3 అంగుళాలు. పడమర : ఐటమ్ నెం.2. ఈ వైపు కొలత 14 అ॥ 6 అంగుళాలు, ఉత్తరం : మద్దినేని రాఘవులు గారి ప్రహరీ గోడ. ఈ వైపు కొలత 17 అ॥ 3 అంగుళాలు. ఐటమ్ నెం.2:- విస్తీర్ణం 1022 చ॥అడుగులు లేదా 113.5/9 చ॥గజాలు లేదా 95.386 చ॥మీ., హద్దులు: తూర్పు: ఐటమ్ నెం.1 కొంతమేర మరియు సోమినేని మాలకొండయ్య గారి వంటగది గోడ కొంతమేర. ఈ వైపు కొలత 38 అ॥, దక్షిణం: సోమినేని వెంకట నరసింహం గారి స్థలం కొంతమేర మరియు ఐటమ్ నెం.3 స్థలం కొంతమేర. ఈ వైపు కొలత 28 అ॥, పడమర : సోమినేని రాజేంద్రప్రసాద్ గారి స్థలం. ఈ వైపు కొలత 35 అ॥, ఉత్తరం : మద్దినేని రాఘవులు గారి ప్రహరీ గోడ. ఈ వైపు కొలత 28 అ॥. ఐటమ్ నెం.3:- విస్తీర్ణం 224 చ॥అడుగులు లేదా 248/9 చ॥గజాలు లేదా 20.906 చ॥మీ., హద్దులు: తూర్పు: సోమినేని వెంకట నరసింహం గారి స్థలం కొంతమేర. ఈ వైపు కొలత 12 అ॥, దక్షిణం: 9 అ॥ల వెడల్పు బజారు. ఈ వైపు కొలత 20 అ॥, పడమర : సోమినేని రాజేంద్రప్రసాద్ గారి స్థలం. ఈ వైపు కొలత 8 అ॥, ఉత్తరం : ఐటమ్ నెం.2 స్థలం. ఈ వైపు కొలత 28 అ॥. మొత్తం 3 ఐటమ్ ల విస్తీర్ణం 1496 చ॥అడుగులు లేదా 20 గదిల 56 చ॥అడుగులు లేదా 166.2/9 చ॥గజాలు లేదా 139.626 చ॥మీ॥ల స్థలం ఆస్తి ఈజ్‌మెంట్ హక్కులతో కలసి.	రూ. 15.50 లక్షలు	రూ. 1.55 లక్షలు

3) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, తండ్రి : ఉప్పుటూరి వెంచయ్య (A/C No. 102000NC00051323) నివాసం : ఇ.నెం.16-7-32, గుర్రం వారి పాలెం, జివిఆర్ నగర్, పామూరు రోడ్, కందుకూరు, ప్రకాశం జిల్లా, బ్రాంచ్ ఆఫీస్ : ఒంగోలు (102000), డిమాండ్ నోటీసు తేది: 02-03-2016 ప్రకారం తేది.30-10-2015 నాటికి బకాయి రూ. రూ.9,99,121/- + తేది.01-11-2015 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏదైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది: 22-08-2016.
బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 13-02-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఇ-వేలం తేది మరియు సమయం : 14-02-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, తండ్రి: ఉప్పుటూరి వెంచయ్య గారి పేరున గల ఆస్తి: డాక్యుమెంట్ నెం.2976/2011 తేది: 18-08-2011 ప్రకారం: ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ఎస్ఆర్‌బి కాన్వెంట్ స్కూల్ ఎదురుగా, పామూరు రోడ్ పద్ద, ఎస్.నెం.173లో 322.22 చ॥గజాలు లేదా 2900.66 చ॥అడుగుల విస్తీర్ణం గల నివాస ఖాళీ భూమి యావత్తు ఆస్తి ఉప్పుటూరి వెంకటేశ్వర్లు అలియాస్ ప్రసాద్ గారికి చెందినది. హద్దులు: తూర్పు: కోటపాటి అనసూర్య గారికి చెందిన ఆస్తి, పడమర : గోనుగుంట సుశీల గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : ముప్పరాజు సుబ్బారావు & మాదల శ్రీనివాసులు గార్లకు చెందిన ఆస్తి, దక్షిణం : పామూరు రోడ్.	రూ. 9.00 లక్షలు	రూ. 0.90 లక్షలు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.14-02-2023 ఉదయం 11.00 గం॥ల నుండి మ॥2.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app,http://www.mstcecommerce.com/, www.pnbindia.in, వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 07-01-2023
ప్రదేశం : విజయవాడ
SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అల్‌కరాజ్ దూరం

సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌నుంచి వరల్డ్ నంబర్‌వన్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్‌కరాజ్ తప్పుకున్నాడు. గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధపడుతున్న అతను సరైన సమయంలో కోలుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించాడు. గత ఏడాది సెప్టెంబర్ 12న అల్‌కరాజ్ ఏటీపీ చరిత్రలో అతి పిన్న వయసులో వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. అల్‌కరాజ్ దూరం కావడంతో డిఫెండింగ్ చాంపియన్ రాఫెల్ నాదల్ ఈ టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలోకి దిగనున్నాడు.

పంత్ మోకాలికి శస్త్ర చికిత్స



కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భారత క్రికెటర్ రిషభ్ పంత్‌కు ముంబైలో మోకాలి శస్త్రచికిత్స జరిగింది. డాక్టర్ దిన్షా పర్దీవాలా శుక్రవారం ఈ సర్జరీని నిర్వహించారని... ప్రస్తుతం పంత్ అబ్జర్వేషన్‌లో ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అతని రీహాబిలిటేషన్ పూర్తి అయ్యే వరకు పర్దీవాలా తగిన సూచనలు ఇస్తారని, వాటిని బీసీసీఐ డాక్టర్ల పర్యవేక్షణలో అమలు చేస్తారని బోర్డు అధికారి చెప్పారు.

మండే సూర్యుడు...

సూర్యకుమార్ 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 112 నాటౌట్

- చివరి టి20లో 91 పరుగులతో శ్రీలంకపై భారత్ ఘనవిజయం
- 2–1తో సిరీస్ వశం



సూర్యకుమార్

రాజ్‌కోట్: సూర్యకుమార్ యాదవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంక కొట్టుకుపోయింది. టీమిండియా 91 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. టాస్ నెగ్గిన భారత్ మొదట 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్ (51 బంతుల్లో 112 నాటౌట్; 7 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ సెంచరీ సాధించాడు. రాహుల్ త్రిపాఠి (16 బంతుల్లో 35; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిశాడు. అనంతరం శ్రీలంక 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. కుశాల్ మెండిస్ (23), షనక (23) టాప్ స్కోరర్లు.

సూర్య ది గ్రేట్ ఇన్నింగ్స్

నాలుగో బంతికి ఇషాన్ కిషన్ (1) వికెట్ తీసిన లంకకు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్న రాహుల్ త్రిపాఠి మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, శుబ్‌మన్ గిల్ (36 బంతుల్లో 46; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మొదటి 9 బంతుల్లో సింగిల్ కూడా తీయలేకపోయాడు! తీక్షణ ఐదో ఓవర్లో 3 బౌండరీలు బాదిన త్రిపాఠి... కరుణరత్నే ఆరో ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. అదే ఊపులో థర్డ్‌మ్యాన్ దిశగా షాట్ ఆడబోయి మదుషంక చేతికి చిక్కాడు. 'పవర్ ప్లే' ఆఖరి బంతికి సూర్య క్రీజులోకి వచ్చాడు. 6 ఓవర్ల పవర్ ప్లేనే అయిపోయింది. మిగతా 14 ఓవర్ల పవర్ స్ట్రోక్స్ ఎలావుంటాయో 'స్కై' చూపెట్టాడు. కవర్ డ్రైవ్, ర్యాంప్ షాట్లతో టచ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ స్కోరు బోర్డును ఆద్యంతం పరుగు పెట్టించాడు. స్పిన్, పేస్, గూగ్లీ ఇలా ఏ బంతి వేసిన తన శైలి షాట్లతో చెలరేగిపోయాడు. పేస్‌తో ముఖం మీదికి వచ్చే బంతుల్ని విడిచి పెట్టలేదు. అదే పనిగా ర్యాంప్ షాట్లతో సిక్స్‌లు, ఫోర్లుగా దంచేస్తూ 26 బంతుల్లోనే ఫిఫ్టీని అవలీలగా పూర్తి చేసుకున్నాడు. అతని షాట్లకు ఆకాశమే హద్దయ్యింది. ఫుట్ టాస్ బంతుల్ని, యార్కర్ డెలివరీల్ని మంచినీళ్ల ప్రాయంలా బౌండరీలకు తరలించాడు. ఎలా వేసినా దంచేశాడు. అతని ధాటికి మదుషంక 13వ ఓవర్లో 18 పరుగులు రాగా... తీక్షణ మరుసటి ఓవర్లో 2, 4, 6, 6, 1లతో సూర్య వేగం ఇంకాస్త పెంచాడు. ఆఖరి బంతిని ఆడిన గిల్ బౌండరీ కొట్టడంతో ఆ ఓవర్లో 23 పరుగులొచ్చాయి. కేవలం ఈ రెండు ఓవర్లలోనే భారత్ 113/2 నుంచి 154/2కు చేరింది. హసరంగ 15వ ఓవర్లో గిల్ క్లీన్‌బౌల్డయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (4), దీపక్ హుడా (4) స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించినా... సూర్య బాదుడుకు అదేమంతా ప్రభావమే చూపలేదు. ఆఖర్లో జతయిన అక్షర్ పటేల్ (9 బంతుల్లో 21 నాటౌట్; 4 ఫోర్లు) చకచకా బౌండరీలు బాదాడు.

18వ ఓవర్ చివరి బంతికి భారత్ స్కోరు 200కు చేరగా, 19వ ఓవర్ తొలి బంతికి సూర్యకుమార్ (45 బంతుల్లో; 6 ఫోర్లు, 8 సిక్సర్లు) సెంచరీ పూర్తయ్యింది. పొట్టి ఫార్మాట్‌లో అతనికిది మూడో సెంచరీ కావడం విశేషం.

లంక గిలగిల

భారీ లక్ష్యం చూడగానే శ్రీలంక బ్యాటర్స్ బెదిరినట్లున్నారు. క్రీజులోకి 11 మంది దిగినా... అందులో ఏ ఒక్కరు కనీసం పాతిక పరుగులైనా చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో విమర్శలపాలైన భారత బౌలింగ్ ఒక్కసారిగా దెబ్బతిన్న పులిలా పంజా విసిరింది. నిసాంక (15; 3 ఫోర్లు), అవిష్క ఫెర్నాండో (1), ధనంజయ (14 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్), అసలంక (14 బంతుల్లో 19; 2 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ షనక, హసరంగ (9) ఎవరు వచ్చినా ఆడింది కాసేపే! భారీ లక్ష్యానికి తగ్గ భాగస్వామ్యం ఒక్కటంటే ఒక్కటైన నిలబడకుండా బౌలర్లు సమష్టిగా దెబ్బతీశారు. దీంతో కనీసం 17 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది.



స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) ధనంజయ (బి) మదుషంక 1; గిల్ (బి) హసరంగ 46; త్రిపాఠి (సి) మదుషంక (బి) కరుణరత్నే 35; సూర్యకుమార్ నాటౌట్ 112; హార్దిక్ (సి) ధనంజయ (బి) రజిత 4; హుడా (సి) హసరంగ (బి) మదుషంక 4; అక్షర్ నాటౌట్ 21; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228.** వికెట్ల పతనం: 1–3, 2–52, 3–163, 4–174, 5–189. **బౌలింగ్:** మదుషంక 4–0–55–2, రజిత 4–1–35–1, తీక్షణ 4–0–48–0, కరుణరత్నే 4–0–52–1, హసరంగ 4–0–36–1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (సి) మావి (బి) అర్ష్‌దీప్ 15; మెండిస్ (సి) ఉమ్రాన్ (బి) అక్షర్ 23; ఫెర్నాండో (సి) అర్ష్‌దీప్ (బి) పాండ్యా 1; ధనంజయ (సి) గిల్ (బి) చహల్ 22; అసలంక (సి) మావి (బి) చహల్ 19; షనక (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 23; హసరంగ (సి) హుడా (బి) ఉమ్రాన్ 9; కరుణరత్నే (ఎల్బీ) (బి) పాండ్యా 0; తీక్షణ (బి) ఉమ్రాన్ 2; రజిత నాటౌట్ 9; మదుషంక (బి) అర్ష్‌దీప్ 1; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (16.4 ఓవర్లలో ఆలౌట్) 137.**
వికెట్ల పతనం: 1–44, 2–44, 3–51, 4–84, 5–96, 6–107, 7–123, 8–127, 9–135, 10–137. **బౌలింగ్:** పాండ్యా 4–0–30–2, అర్ష్‌దీప్ 2.4–0–20–3, శివమ్ మావి 1–0–6–0, అక్షర్ 3–0–19–1, ఉమ్రాన్ 3–0–31–2, చహల్ 3–0–30–2.

చేతన్ శర్మకే మళ్లీ చైర్మన్ పదవి

భారత క్రికెట్ సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించిన బీసీసీఐ



18 నవంబర్ 2022...పనితీరు బాగా లేదంటూ చేతన్ శర్మ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీని రద్దు చేసి కొత్తగా దరఖాస్తులు కోరిన బీసీసీఐ...

7 జనవరి 2023... సెలక్టర్లలో ఒకడిగా ఎంపిక కావడమే కాదు... కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పునర్నియామకం...

ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఐదుగురు సభ్యుల కొత్త సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించింది. చేతన్ శర్మ (నార్త్‌జోన్) చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సలీల్ అంకోలా (వెస్ట్), సుబ్రతో బెనర్జీ (ఈస్ట్), శివ్ సుందర్ దాస్ (సెంట్రల్), ఎస్.శరత్ (సౌత్‌జోన్) సభ్యులుగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వైఫల్యం అనంతరం బోర్డు రద్దు చేసిన కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన చేతన్ శర్మనే మరోసారి చైర్మన్ కావడం విశేషం. అయితే పేరుకు కమిటీ రద్దయినా...ఇదే బృందం న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు, తాజాగా శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌కు కూడా జట్లను ఎంపిక చేసింది. టీమ్ పేలవ ప్రదర్శనపై జరిగిన సమీక్షా సమావేశంలో కూడా చేతన్ శర్మ పాల్గొన్నాడు.

ఎంపిక జరిగిందిలా...

సెలక్టర్ పదవి కోసం సుమారు 600 దరఖాస్తులు వచ్చినట్లు బీసీసీఐ ప్రకటించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే, సులక్షణా నాయక్ సభ్యులుగా ఉన్న బోర్డు క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇందులో అన్ని అర్హతలు ఉన్న 11 మందిని షార్ట్ లిస్ట్ చేసి జనవరి 1 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించింది. చైర్మన్‌గా గరిష్టంగా ఏడాదికి రూ. 1 కోటి వేతనం కావడంతో... ఇంతకంటే ఎక్కువగా ఆర్జిస్తున్న పలువురు మాజీ అగ్రశ్రేణి క్రికెటర్లు సెలక్టర్ కావడానికి ఇష్టపడటం లేదు.

అనుభవమిదీ...

చేతన్ భారత్ తరఫున 23 టెస్టులు, 65 వన్డేలు ఆడి 128 వికెట్లు పడగొట్టగా, సలీల్ అంకోలా 1 టెస్టు, 20 వన్డేలు ఆడి 15 వికెట్లు తీశాడు. 23 టెస్టులు, 4 వన్డేలు ఆడి 1375 పరుగులు చేసిన శివ్ సుందర్ దాస్ నేపథ్యం ఒడిషానే అయినా కెరీర్ చివర్లో విదర్భకు ఆడటంతో సెంట్రల్‌జోన్‌నుంచి అతని పేరును పరిగణలోకి తీసుకున్నారు. సుబ్రతో బెనర్జీ 1 టెస్టు, 6 వన్డేలు ఆడి 8 వికెట్లు పడగొట్టాడు. ఎస్.శరత్ ఒక్కడే అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అయితే దేశవాళీలో 139 మ్యాచ్‌ల ఘనమైన అనుభవంతో పాటు ఇటీవలి వరకు జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా పని చేయడం కూడా కలిసొచ్చింది.

టాటా ఓపెన్ విజేత గ్రీక్‌స్పూర్



పుణే: భారత్‌లో నిర్వహించే ఏకైక ఏటీపీ టోర్నీ టాటా ఓపెన్ మహారాష్ట్ర (ఏటీపీ 250) శనివారం ముగిసింది. సింగిల్స్‌లో నెదర్లాండ్స్ ఆటగాడు గ్రీక్‌స్పూర్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో గ్రీక్‌స్పూర్ 4–6, 7–5, 6–3 స్కోరుతో బెంజమిన్ బోన్జి (ఫ్రాన్స్)ను ఓడించాడు. 2 గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి సెట్‌ను కోల్పోయినా...పట్టుదలతో ఆడిన 26 ఏళ్ల గ్రీక్‌స్పూర్ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. మరో వైపు డబుల్స్‌లో భారత జోడి శ్రీరామ్ బాలాజీ – జీవన్ నెదుంజెళియన్ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో సాండర్ గిల్ – జొరాన్ వీగన్ (బెల్జియం) ద్వయం 6–4, 6–4తో శ్రీరామ్–జీవన్‌లపై విజయం సాధించింది.

దక్షిణాఫ్రికా 149/6

సిడ్నీ: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా పేలవ బ్యాటింగ్ ప్రదర్శన కొనసాగింది. మూడో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ టీమ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఖాయా జోండో (39), తెంబా బవుమా (35) మాత్రమే ఫర్వాలేదనిపించారు. ఇప్పటికీ దక్షిణాఫ్రికా మరో 326 పరుగులు వెనుకబడి ఉంది. అయితే ఆసీస్ ఆధిపత్యం కనిపిస్తున్నా...టెస్టు 'డ్రా'గానే ముగియవచ్చు! చివరి రోజు ఆదివారం గరిష్టంగా వేయగలిగే 98 ఓవర్లలో మిగిలిన 14 దక్షిణాఫ్రికా వికెట్లను తీయడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అంతకు ముందు వాన కారణంగా లంచ్ వరకు కూడా ఒక్క బంతీ పడలేదు. దాంతో ఓవర్‌నైట్ స్కోరు 475/4 వద్దనే తొలి ఇన్నింగ్స్‌ను ఆసీస్ డిక్లేర్ చేసింది. ఫలితంగా 195 పరుగులతో ఉస్మాన్ ఖాజా నాటౌట్‌గా నిలిచాడు. ఫ్రాంక్‌వారెల్ (197 నాటౌట్), సచిన్ (194 నాటౌట్) తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ డిక్లరేషన్‌తో 190ల్లో ఆగిపోయిన మూడో ఆటగాడిగా ఖాజా నిలిచాడు.

సినిమా



● పొన్నియిన్ సెల్వన్



● ఆర్‌ఆర్‌ఆర్

ఏషియన్ ఫిల్మ్ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు

● పొన్నియిన్ సెల్వన్‌కు ఆరు ● ఆర్‌ఆర్‌ఆర్‌కు రెండు

పదహారవ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌కు సంబంధించిన నామినేషన్స్ శనివారం వెల్లడయ్యాయి. ఈ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు 'పొన్నియిన్ సెల్వన్ 1', 'ఆర్‌ఆర్‌ఆర్'కి నామినేషన్స్ దక్కాయి. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియిన్ సెల్వన్ 1' ఆరు విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్) నామినేషన్స్ దక్కించుకుంది. విక్రమ్, 'జయం' రవి, కార్తీ, ఐశ్వర్యా రాయ్, త్రిష తదితరులు ముఖ్య తారలుగా ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందింది. తొలి భాగం గత ఏడాది సెప్టెంబరు 30న విడుదలై, దాదాపు 500 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసి బాక్సాఫీస్ రికార్డును సృష్టించింది. కాగా రెండో భాగం 'పొన్నియిన్ సెల్వన్ 2' ఈ ఏడాది ఏప్రిల్ 28న రిలీజ్ కానుంది. ఇక గత ఏడాది సంచలన విజయం సాధించిన 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమా రెండు విభాగాల్లో (బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్, బెస్ట్ సౌండ్) నామినేషన్ దక్కించుకుంది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2022 మార్చి 25న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 1300 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిందీ చిత్రం. ఇక ఈ 16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో నామినేషన్ దక్కించుకున్నవారు అవార్డులూ అందుకుంటారా? అనేది మార్చి 12న తెలుస్తుంది. ఎందుకంటే ఆ రోజు హాంకాంగ్‌లో ఈ అవార్డుల వేడుక జరగనుంది.

బాఫ్తా లాంగ్ లిస్ట్‌లో ఆర్‌ఆర్‌ఆర్

95వ ఆస్కార్ అవార్డుల షార్ట్ లిస్ట్ (నాటు నాటు పాట), గోల్డెన్ గ్లోబ్ నామినేషన్స్.. ఇలా ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిన 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం మరో ఘనతను సాధించింది. 2023 బాఫ్తా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) లాంగ్ లిస్ట్‌లో చోటు దక్కించుకుంది. నాన్ ఇంగ్లిష్ విభాగంలో 'ఆర్‌ఆర్‌ఆర్'కు చోటు దక్కింది. ఇదే విభాగంలో సౌత్ కొరియన్ ఫిల్మ్ 'డెషిసన్ టు లీవ్' ఉంది. ఇక ఈ బాఫ్తా లాంగ్ లిస్ట్ డాక్యుమెంటరీ జాబితాలో ఇండియాకు చెందిన 'ఆల్ దట్ బ్రీత్స్' కూడా ఉంది. ఈ ఏడాది జనవరి 19న బాఫ్తా నామినేషన్స్ రానున్నాయి. ఫిబ్రవరి 19న అవార్డుల ప్రదానం జరుగుతుంది. మరి... లాంగ్ లిస్ట్‌లో ఉన్న చిత్రాలు నామినేషన్ దక్కించుకుని, అవార్డు దక్కించుకుంటాయా అనేది చూడాలి.

సౌత్ కొరియన్ మూవీకి 10 నామినేషన్లు

16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో సౌత్ కొరియన్ థ్రిల్లర్ 'డెషిసన్ టు లీవ్' చిత్రం 10 విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రస్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ సౌండ్) నామినేషన్స్ దక్కించుకుంది. ఇదే సినిమా 95వ ఆస్కార్ అవార్డుల్లో ఇంటర్‌నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో షార్ట్ లిస్ట్ కావడం మరో విశేషం. అంతే కాదు.. ఈ ఏడాది కేన్స్ చిత్రోత్సవాల్లో బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఈ చిత్రదర్శకుడు పార్క్ చాన్ వూక్ అందుకున్నారు.

అయ్యో ఏంటో ...

సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'అయ్యో ఏంటో నాకు' అనే లిరికల్ పాటను శనివారం విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, స్వీకర్ అగస్తి పాడారు. ''పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఈ చిత్రం రూపొందించారు. సంక్రాంతి పండగకి వస్తున్న మా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది.




● సంతోష్

ఆ ఇద్దరిలా నేనూ సపోర్ట్ లేకుండా వచ్చా!

– దర్శకుడు బాబీ

"చిరంజీవిగారి జడ్జిమెంట్ పక్కాగా ఉంటుంది. 153 సినిమాలు చేసిన అనుభవం ఆయనది. అలాంటి చిరంజీవిగారు నేను చేసిన 'వాల్తేరు వీరయ్య' ఫైనల్ కాపీ చూస్తున్నారన్నప్పుడు రెండు రాత్రులు నిద్రపట్టలేదు. సినిమా చూశాక చిరంజీవిగారు నన్ను హత్తుకుని 'బ్లాక్ బస్టర్ కొడుతున్నాం బాబీ' అన్నారు.. ఆ మాటతో గర్వంగా ఫీలయ్యాను" అని డైరెక్టర్ బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) అన్నారు. చిరంజీవి, శ్రుతీహాసన్ జంటగా రవితేజ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానున్న సందర్భంగా బాబీ చెప్పిన విశేషాలు.



● చిరంజీవిగారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా ప్రయాణం మొదలైంది. ఆయన సినిమాలో ఏదో ఒక విభాగంలో పని చేయాలనే కల ఉండేది. అలాంటిది మెగాస్టార్‌ని నేను డైరెక్ట్ చేసిన 'వాల్తేరు వీరయ్య' విడుదలవుతుండటం నా జీవితంలో స్పెషల్ మూమెంట్. ప్రెస్‌మీట్‌లో చిరంజీవిగారు నన్ను కౌగలించుకొని ముద్దు పెట్టుకున్న ఫోటోని ఫ్రేమ్ కట్టించుకుని ఇంట్లో, ఆఫీసులో పెట్టుకున్నా. ● 'వాల్తేరు వీరయ్య' కథని లాక్‌డౌన్‌కి ముందు చిరంజీవిగారికి చెప్పాను. అయితే లాక్‌డౌన్‌లో ప్రేక్షకులు ఓటీటీకి, డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందర్నీ అలరించే కథ చెప్పాలని దృష్టి పెట్టాం.. ఆ ఆలోచనల నుంచి రవితేజగారి పాత్ర పుట్టింది. ఇద్దరి పాత్రలని సమానంగా డిజైన్ చేశాను. బీ, సీ సెంటర్ ఆడియన్స్‌తో పాటు మల్టీప్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని వాణిజ్య అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ● చిరంజీవిగారు హిట్‌కి పొంగిపోరు.. ఫ్లాప్‌కి నిరుత్సాహపడరు. రవితేజగారూ అంతే. ఏ సినిమాకైనా ఇద్దరూ ప్రాణం పెట్టి చేస్తారు. ఎలాంటి నేపథ్యం లేకుండా స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజగార్లలా నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. వాళ్లిద్దరితో సినిమా చేయడం నా అదృష్టం. ● సంక్రాంతికి పోటీ ఉంటుంది.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో? అయితే నవీన్, రవిగార్లు కావడంతో ఒత్తిడి లేదు. 'వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి' చిత్రాలకు నిర్మాతలు ఒక్కరే కాబట్టి రెండు సినిమాలూ బాగుండాలని పాజిటివ్‌గా ఎదురు చూస్తున్నాం. గోపీచంద్ డైరెక్టర్‌గా, నేను రచయితగా ఇద్దరం చాలా కాలం ప్రయాణం చేశాం. మేమిద్దరం ఒకే బ్యానర్‌లో రెండు చిత్రాలతో సంక్రాంతికి రావడం హ్యాపీగా ఉంది. ఒకరికొకరం ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నాం. ● చిరంజీవిగారిని అభిమానించే ఫ్యాన్స్ రవితేజగారిని కూడా అభిమానిస్తారు. చిరంజీవిగారి స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగానని రవితేజగారు ఎన్నో సార్లు చెప్పారు. సైడ్ క్యారెక్టర్స్ చేసుకునే రవితేజగారు స్టార్ హీరోగా ఎదగడం చిరంజీవిగారికి కూడా ఆనందమే. ఇద్దరికీ హిందీలో మంచి మార్కెట్ ఉంది కాబట్టే ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లోనూ రిలీజ్ చేస్తున్నాం.

త్రిష కాదు.. కాజల్?

అజిత్ అరవైరెండో సినిమాలో కథానాయిక ఎవరు? కొన్ని రోజులుగా చెన్నై కోడంబాక్కమ్‌లో జరుగుతున్న చర్చ ఇది. ముందుగా నయనతార పేరు వినిపించింది. ఆ తర్వాత త్రిష పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు కాజల్ అగర్వాల్ పేరు ప్రచారంలోకి వచ్చింది. అజిత్ 62వ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించనున్నారు. ఇందులో అజిత్ సరసన హీరోయిన్, విఘ్నేష్ భార్య నయనతార నటిస్తారనే ప్రచారం జరిగింది. కారణాలు బయటకు రాలేదు కానీ నయనతార నటించడంలేదట. ఆ తర్వాత త్రిషను సంప్రదించాలనుకున్నారని సమాచారం. అయితే త్రిష కూడా కాదట. కాజల్ అగర్వాల్‌ని ఫైనలైజ్ చేసే ఆలోచనలో యూనిట్ ఉందని సమాచారం. తల్లయ్యాక కాజల్ కొంత బ్రేక్ తీసుకుని, ఇప్పుడు మళ్లీ షూటింగ్స్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రస్తుతం కమల్‌హాసన్‌తో ఆమె 'ఇండియన్ 2' చేస్తున్నారు. ఇక గతంలో అజిత్ సరసన కాజల్ 'వివేకం' (2017)లో నటించారు. సో.. మరోసారి ఈ జోడీ కుదురుతుందా? కొన్ని రోజుల్లో తెలిసిపోతుంది.





కొత్తవారిని ప్రోత్సహించాలి

– మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

''తెలుగు సినిమా పరిశ్రమకు కొత్త తరం అవసరం చాలా ఉంది. కొత్తవారు చేస్తున్న ఈ 'అష్టదిగ్బంధనం' సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొత్తవారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రోత్సహించినప్పుడే మరిన్ని కొత్త సినిమాలు వస్తాయి'' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సూర్య భరత్ చంద్ర, ఇషికా ముఖ్య తారలుగా బాబా పీఆర్ దర్శకత్వంలో మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మిస్తున్న చిత్రం 'అష్టదిగ్బంధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. మనోజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ – ''ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనున్నాం. ఒక వినూత్న కథాంశంతో బాబా పీఆర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయింది'' అన్నారు. ''హైదరాబాద్ నేపథ్యంలో సాగే హై వోల్టేజ్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ ఇది'' అని బాబా పీఆర్ అన్నారు. ''నటనకు అవకాశం ఉన్న పాత్ర చేస్తున్నాను'' అన్నారు సూర్య భరత్ చంద్ర. ''తెలుగులో నాకు ఇది మూడో సినిమా'' అన్నారు ఇషికా.

సంగీత దర్శకుడు చాంద్ బాషా మృతి



నృత్యదర్శకురాలు సుచిత్ర తండ్రి, గేయ రచయిత చంద్రబోస్ మామ, సంగీత దర్శకుడు చాంద్ బాషా (92) మృతి చెందారు. హైదరాబాద్ మణికొండలోని ఆయన స్వగృహంలో శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. చాంద్ బాషా దక్షిణాదిలో పలు సినిమాలకు సంగీత దర్శకునిగా చేశారు. తెలుగులో 'ఖడ్గ తిక్కన, బంగారు సంకెళ్లు, స్నేహమేరా జీవితం, మానవుడే దేవుడు', కన్నడంలో 'అమర భారతి, చేడిన కిడికి' వంటి పలు చిత్రాలకు స్వరాలందించారాయన. చాంద్ బాషాకి ముగ్గురు అమ్మాయిలు, ఒక కొడుకు ఉన్నారు. వారిలో సుచిత్ర కొరియోగ్రాఫర్‌గా, డైరెక్టర్‌గా (2004లో 'పల్లకిలో పెళ్లికూతురు' సినిమా తెరకెక్కించారు) సుపరిచితమే. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో శనివారం ఉదయం చాంద్ బాషా అంత్యక్రియలు జరిగాయి. కాగా ఆయన మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.